
## కపాస్ కిసాన్ యాప్ 16 వ తేదీ వరకే ఉంటుంది




**బజార్ హాత్నూర్, ఫిబ్రవరి 13(డిడి9వార్త న్యూస్ ):-**కపాస్ కిసాన్ యాప్ అనేది ఈ నెల 16వతేదీవరకు(సోమవారం )మాత్రమే ఉంటుంది.ఆ తర్వాత ఉండదు. రైతులు, రైతు కూలీలు ఇళ్లల్లో ఉన్నపత్తిని అమ్ముకోవాలి అంటే కపాస్ యాప్ లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి అందుకోసం 16 వ తేది చివరి తేదీ కనుక పత్తి ఉన్న రైతులు కపాస్ యాప్ లో బుక్చేసుకొనిఉంటే ఈ నెల 20 వ తేదీ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఆదిలాబాద్ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారు తెలిపారు. ఆ తరువాత ఈ సంవత్సరశీ పత్తి కొనుగోలు నిలిపి వేస్తారని పేర్కొన్నారు.

## స్పైక్ మాకే సొసైటీ ఆధ్వర్యంలో భరతనాట్యం ప్రదర్శన




**పోతంగల్, ఫిబ్రవరి 13 (డీడీ9 వార్త):**నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పోతంగల్ పాఠశాలలో స్పైక్ మాకే సొసైటీ ఆధ్వర్యంలో ప్రముఖ నాట్యకారిణి శృతిరావు జి భరతనాట్య ప్రదర్శన ఇచ్చారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఎంతో ఆసక్తిగా కార్యక్రమాన్ని తిలకించి ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు నాగనాథ్ పాల్గొని మాట్లాడారు. అలాగే ఉపాధ్యాయులు షబానా, రాఘవమ్మ, ఇందిరా ప్రియదర్శిని, హనుమాన్లు, వనజ, రమాదేవి, చందర్, మంజుల తదితరులు హాజరయ్యారు.

## బజార్ హత్నూర్లో సంత్ సేవాలాల్ జయంతి వేడుకల కర పత్రాల విడుదల



**బజార్ హాత్నూర్,ఫిబ్రవరి, 13(డిడి9వార్త న్యూస్):-**బజార్హత్నూర్ మండలంలోని ప్రైవేట్ డిగ్రీ కళాశాల సమీపంలోశుక్రవారం రోజు ఒక కార్యక్రమంలో శ్రీ శ్రీసద్గురుసశీత్ సేవాలాల్ మాహరాజ్ 287 వ జయంతి సంబరాలు ఈనెల 18 తేదీ బుధవారం ఆదిలాబాద్ లోని రామ్లీలమైదానంలో జరుగనున్న నేపథ్యంలో దానికి సంబందించిన అధికారిక కరపత్రాలు విడుదలచేశారు మండలంలోని ప్రతి గ్రామం నుంచి ప్రజలు వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బంజారా పెద్దలు కోరారు.ఈ కార్యక్రమంలో ఆ శాఖజిల్లా ప్రదాన కార్యదర్శి వినాయక్ రావు చవాన్, ఆర్ హీరాలాల్ నాయక్,ఉపాధ్యక్షులు ఆడే నూర్సింగ్ నాయక్,జిల్లా కార్యదర్శి ఆర్ గణేష్ నాయక్,కార్యదర్శి ఆడే సతీష్ నాయక్,అరుణ్,గణేష్,రవి తదితరులు పాల్గొన్నారు.


## బరంగ్ ఏడ్గి గ్రామంలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు





**బీర్కూర్, ఫిబ్రవరి 13(డిడి9 వార్త):**మండలంలోని బరంగ్ ఏడ్గి గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని పురస్కరించుకుని బాణాసంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఏఎంసీ డైరెక్టర్ గోండ్ల రాజు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మోగించిందన్నారు. అలాగే బాన్సువాడ మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, నిజామాబాద్ డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి మద్దతుతో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ సతీమణి కాసుల విజయమ్మ మున్సిపల్ చైర్మన్ కావడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు బాణాసంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాదేపురం గంగారాం, ఇందూర్ గజేందర్, సిద్ధంశెట్టి శివరాజ్, వడ్ల నాగయ్య, కుర్మ బుజ్జి గొండ, నీరడి రాములు, బుడ్డ బసప్ప, బోయి సాయిలు, శావులం శంకర్, గైని సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## భీమ్‌గల్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జైత్రయాత్ర




● 8 వార్డుల్లో ఘనవిజయం

**నిజామాబాద్ జిల్లా 13 ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** ఉత్కంఠకు తెరపడింది.. భీమ్‌గల్ పురపోరులో కాంగ్రెస్ పార్టీ తన జైత్రయాత్రను చాటుకుంది. మున్సిపాలిటీలోని మొత్తం 12 వార్డులకు గాను ఏకంగా 8 స్థానాలను కైవసం చేసుకుని స్పష్టమైన ఆధిక్యతను ప్రదర్శించింది. ప్రధాన ప్రత్యర్థి బీఆర్ఎస్ 4 వార్డులకే పరిమితమైంది. దీంతో భీమ్‌గల్ మున్సిపల్ పీఠం కాంగ్రెస్ పరం కావడం లాంఛనమైంది. ఉదయం ఓట్ల లెక్కింపు ప్రారంభమైనప్పటి నుంచే ఫలితాలు ఉత్కంఠ రేకెత్తించాయి. మొదటి మూడు వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు వరుస విజయాలతో జోరు కనబరిచారు. ఆ తర్వాత 4, 5 వార్డుల్లో బీఆర్ఎస్ పుంజుకున్నప్పటికీ, మెజారిటీ వార్డుల్లో కాంగ్రెస్ తన పట్టు నిలుపుకుంది.వార్డుల వారీగా విజేతలు వీరే..కాంగ్రెస్ అభ్యర్థులు: ఆరెపల్లి శ్రీజ (1), పరస కుశలత (2), తోట సతీష్ (3), బొదిరె నాగమణి (6), అంజుమ్ అలీ (7), మమ్మరి సందీప్ (8), సంటి లత (10), సంఘ్యా నాయక్ (11).బీఆర్ఎస్ అభ్యర్థులు: గున్నాల బాల లక్ష్మి (4), బొదిరె లావణ్య (5), నీలం రవి (9), మల్లెల అనుపమ (12).

## ఘనంగా పూలజీ బాబా ధ్యాన మందిర వార్షికోత్సవ







**బజార్ హత్నూర్, ఫిబ్రవరి 13(డిడి9వార్త న్యూస్):-**బజార్హత్నూర్ మండలంలోని కొలహరి గ్రామ పంచాయతీకేంద్రంలో గల శ్రీ సంత్ పులాజి బాబా ధ్యానమందిరంలో ఆ ధ్యాన మందిరం 19 వ వార్షికోత్సవమును శుక్రవారం రోజు పులాజీ బాబా శిష్యులు ఘనంగా నిర్వహించారు.ఒక రోజుముందు నుంచే ధ్యాన మందిరం పరిసరాలను శుభ్రంచేసి ఓంకారం నాదంతో కార్యక్రమంప్రారంభం చేశారు. ఓమ్ చక్కగా వేసి అక్కడ పులాజీ బాబాచిత్రం ఉంచి శుక్రవారం రోజు జ్యోతి ప్రజ్వలన చేసి పూజలుచేశారు. పులాజి బాబా చూపించిన మార్గంలో ప్రజలు నడుచుకొని ముక్తి పొందాలని వక్తలుఉపన్యాసం ఇస్తూ వచ్చిన భక్తజనులకు సూచనలు చేశారు.ఈ సందర్భంగా వచ్చిన ప్రజలకు భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు. ఈసందర్భంగా ధ్యాన మందిరంవద్ద సందడి నెలకొని జాతర గా ఆగపించింది.ఈ కార్యక్రమం లో వివిధ గ్రామ ముల నుంచి పలువురు భక్తులు వచ్చారు. బజార్ హత్నూర్, అందుగూడ, ఇచ్చోడ మండలంలోని అక్కడ క్కడ ఉన్న ధ్యాన మందిరం పెద్దలు హాజరు కాగా కొలహరి పులాజి బాబా ధ్యాన మందిరం పెద్దలు వారికి సన్మానం చేసి గౌరవ ఇచ్చారు.కార్యక్రమం ముగిసే వరకు ప్రవచనాలు కొనసాగినవి.

## ఆర్మూర్ మున్సిపాలిటీలో హస్తం హవా : కైవసమైన పురపీఠం

**నిజామాబాద్ జిల్లా 13 ఫిబ్రవరి (డీడీ9 వార్త) :**ఆర్మూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించింది. సంక్షేమ పథకాలు, ప్రజా రంజక పాలనే లక్ష్యంగా సాగుతున్న ప్రభుత్వానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. శుక్రవారం విడుదలైన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన మెజారిటీని సాధించి పురపీఠాన్ని కైవసం చేసుకుంది. మొత్తం 36 వార్డులకు గాను 19 స్థానాల్లో విజయకేతనం ఎగురవేసి సత్తా చాటింది.మున్సిపల్ పోరులో ప్రతిపక్షాలు చిత్తుగా విఫలమయ్యాయి. బీఆర్ఎస్ 5 స్థానాలకే పరిమితం కాగా, బీజేపీ 8 స్థానాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ హవా ముందు మిగిలిన పార్టీలు నిలవలేకపోయాయి. మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేసినా ప్రజలు మాత్రం అభివృద్ధి వైపే మొగ్గు చూపారని ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి.




**విజేతల వివరాలు :**

కాంగ్రెస్ జోరు (19) : నాగేంద్ర (2), సృజన్ (4), బండారు గీత (5), షేర్ల మమత (6), కాటిపల్లి వెంకట్రెడ్డి (11), తాటి నీలిమ (12), కోడిగల మల్లయ్య (13), రహీం సాహిఫ్ (14), గోనె లహరి (15), ఆరిఫ్ (20), రవి గౌడ్ (24), భూపేందర్ (25), జో శ్రీను (26), తిరుమల సుమన్ (29), గంగా ప్రసాద్ (31), భోగడమీది రాణి (33), నర్మే నవీన్ (34), సడక్ వినోద్ (35), బారడ్ గంగమణి (36).

**బీజేపీ (8):** యామాద్రి కవిత (3), ప్రశాంత్ (7), పోచంపాడు శ్రీను (9), దొండి కవిత (16), శ్రావణ్ కుమార్ (18), అనూష (21), బొట్టు రాజు (23), బోస్కర్ పాను శ్రీను (32).

**బీఆర్ఎస్ (5):** 8వ వార్డు అభ్యర్థి, నయం (10), రహమతునిసా (17), నజియా తసీన్ (28), పృథ్వీరాజ్ (30).

**స్వతంత్రులు ఇతరులు:** సల్మాన్ (1), దియా ఆగర్వాల్ (19), ఇలియాస్ (27) స్వతంత్రులుగా గెలవగా, 22వ వార్డులో ఎంఐఎం విజయం సాధించింది.ఫలితాలు వెలువడగానే ఆర్మూర్ పట్టణం పండుగ వాతావరణాన్ని తలపించింది. బాణసంచా కాల్చి, స్వీట్లు పంచుకుంటూ కార్యకర్తలు విజయోత్సవలు నిర్వహించారు. ఈ విజయం సీఎం నాయకత్వానికి, ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఆర్మూర్ పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని విజేతలు ధీమా వ్యక్తం చేశారు.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయభేరి : పీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్

**నిజామాబాద్ జిల్లా 13 ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు మున్సిపల్ ఎన్నికల ఫలితాలే నిదర్శనమని, ప్రజలు కాంగ్రెస్ వైపే నిలిచారని పీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. శుక్రవారం నిజామాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ విజయం ముఖ్యమంత్రి, మంత్రులు, పార్టీ శ్రేణుల సమష్టి కృషి వల్లనే సాధ్యమైందని ఆయన కొనియాడారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 70 నుంచి 75 శాతం మున్సిపల్ వార్డులను కాంగ్రెస్ కైవసం చేసుకోవడం హర్షణీయమని మహేశ్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఓటు వేసిన ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ.. విపక్షాలపై ఆయన ఘాటు విమర్శలు చేశారు. బీఆర్ఎస్, బీజేపీలు లోపాయికారీ ఒప్పందాలు చేసుకున్నప్పటికీ కనీసం 25 శాతం సీట్లు కూడా సాధించలేకపోయాయని ఎద్దేవా చేశారు. నిజామాబాద్, కరీంనగర్ కార్పొరేషన్లలో బీజేపీ, ఎంఐఎంలు మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు ప్రయత్నించినా, ప్రజలు అభివృద్ధి వైపే మొగ్గు చూపారని వివరించారు. వచ్చే జీహెచ్ఎంసీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గతంలో నిజామాబాద్‌లో కాంగ్రెస్‌కు కేవలం రెండు సీట్లు ఉండేవని, ఇప్పుడు 18 నుంచి 20 స్థానాల్లో విజయం సాధిస్తామని చెప్పారు. ఎంఐఎంతో పొత్తు విషయంపై స్పందిస్తూ.. నగర అభివృద్ధి దృష్ట్యా అవసరమైతే వారితో కలుస్తామని, కౌంటింగ్ పూర్తయ్యాక సీనియర్ నాయకులతో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తమ ప్రభుత్వం సంక్షేమ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేస్తుందని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు.



## బాన్సువాడలో 'పోచారం' ప్రభంజనం.. మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగురవేత

- బీర్కూర్‌లో టపాసులతో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు
- అభివృద్ధికి పట్టం కట్టిన బాన్సువాడ ప్రజలు
- వ్యూహాలతో చక్రం తిప్పిన పోచారం భాస్కర్ రెడ్డి
- కాసుల బాలరాజు వ్యూహాత్మక రచన ఫలితం

**బాన్సువాడ, ఫిబ్రవరి 13(డిడి9 వార్త):**బాన్సువాడ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి రాజకీయ అనుభవం, ఆయన కుమారుడు పోచారం భాస్కర్ రెడ్డి క్షేత్ర స్థాయి వ్యూహాలు కలిసి కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన విజయాన్ని అందించాయి. నియోజకవర్గంలో తమ పట్టు ఏమాత్రం తగ్గలేదని ఈ ఫలితాలు మరోసారి నిరూపించాయి.మొత్తం 19 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ 11 స్థానాలను కైవసం చేసుకుని మెజారిటీ సాధించి మున్సిపల్ పీఠాన్ని దక్కించుకుంది. దీంతో బాన్సువాడలో కాంగ్రెస్ జైత్రయాత్ర కొనసాగిందని పార్టీ నాయకులు పేర్కొన్నారు.క్షేత్రస్థాయిలో భాస్కర్ రెడ్డి వ్యూహం ఎన్నికల సమయంలో పోచారం భాస్కర్ రెడ్డి ప్రతి వార్డును సమీక్షిస్తూ అభ్యర్థుల గెలుపు కోసం విస్తృతంగా పనిచేశారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షణలో ప్రచార వ్యూహాలు అమలు కావడం విజయంలో కీలక పాత్ర పోషించిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఇదిలా ఉండగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రచారం నిర్వహించినప్పటికీ, అది ఓట్లుగా మారడంలో ఆ పార్టీ విఫలమైందని స్థానిక రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి.

**సంబరాల్లో కాంగ్రెస్ శ్రేణులు**

విజయం అనంతరం బాన్సువాడ, బీర్కూర్ ప్రాంతాల్లో కాంగ్రెస్ కార్యకర్తలు టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించారు. అభివృద్ధికి పట్టం కట్టిన ఓటర్లకు, కృషి చేసిన కార్యకర్తలకు పోచారం కుటుంబం కృతజ్ఞతలు తెలిపింది.ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ రఘు, ఏఎంసీ వైస్ చైర్మన్ యామ రాములు, ఉప సర్పంచ్ పరమేష్ పంతులు, మాజీ పిఏసిఎస్ చైర్మన్ కొల్లి గాంధీ, నాయకులు మియ్యాపురం శశికాంత్, ఆవారి గంగారాం, బస్వరాజ్ పటేల్, దుంపల రాజు, సాహెబ్రావ్, లాయక్, వార్డు సభ్యులు కోరిమే రఘు, కొర్రి ప్రశాంత్, మద్నూర్ శంకర్, మహేష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## బరంగ్ ఏడ్గిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**బీర్కూర్, ఫిబ్రవరి 13 (డీడీ9 వార్త):**బీర్కూర్ మండలంలోని బరంగ్ ఏడ్గి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన రూ.30 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు పనులు మధ్యలో నిలిచిపోవడంతో, వాటిని శుక్రవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరిగి ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి కావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ గొండ్ల రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాదేపురం గంగారాం, ఇందూర్ గజేందర్, సిద్ధంశెట్టి శివరాజ్, వడ్ల నాగయ్య, కుర్మ బుజ్జి గొండ, నీరడి రాములు, బుడ్డ బసప్ప, బోయి సాయిలు, శావులం శంకర్, గైని సాయిలు తదితరులు పాల్గొన్నారు



